# గుదిమళ్లలో గుబాళించిన సంక్షేమం

**ఇండ్లు 1,125, లబ్ధిదారులు 3,956**

**సగటున ఇంటికి ముగ్గురు లబ్ధిదారులు**

**సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**గ్రామాభివృద్ధిలో ఎమ్మెల్యే కందాళ మార్క్**



గుదిమళ్ల గ్రామ వ్యూ

ఖమ్మం రూరల్, అక్టోబర్ 13 : మండలంలోని గుదిమళ్ల గ్రామంలో సంక్షేమ పథకాల అమలు మూడు పువ్వులు.. ఆరుకాయలు అన్న చందంగా ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే సగటున ప్రతి గడపకు రెండు, మూడు పథకాలు అందాయంటే అతిశయోక్తి కాదు. గ్రామంలో మొత్తం జనాభా 4,069 మంది కాగా, ఓటర్లు 3,112 మంది ఉన్నారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం గ్రామంలో 1,125 కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామ ప్రజలు ఎక్కువగా వ్యవసాయం చేస్తుంటారు. కొద్దిమంది ఖమ్మం నగరంలో వివిధ పనులు చేస్తుంటారు. దాదాపు అన్ని కులాలు కలిగిన గ్రామంగా ఉన్న గుదిమళ్లలో ప్రభుత్వ పథకాలు సైతం ఎక్కువ మొత్తంలో అందాయని చెప్పవచ్చు. రాష్ట్ర సర్కార్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాల ప్రభావంతో గ్రామంలో గడిచిన పదేండ్లలో సాగు విస్తీర్ణం సైతం గణనీయంగా పెరిగింది. ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు మరోవైపు ఎమ్మెల్యే కందాళ సొంత నిధుల సాయం, అనేక అభివృద్ధి పథకాల ఫలితంగా గుదిమళ్లకు కొత్త ఒరవడి వచ్చింది.

### ఇండ్లు తక్కువ.. లబ్ధిదారులు ఎక్కువ

చేతి, కులవృత్తులు, మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, ఆడబిడ్డలు ఇలా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాయి. దీంతో నేడు గ్రామంలో ఏ ఇల్లు చూసినా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు కనపడుతున్నారు. రైతులు ఎక్కువగా ఉండే గ్రామం కావడంతో అనేక రైతు సంక్షేమ పథకాలు సైతం అందాయి. ప్రధాన పథకాలకు సంబంధించిన వివరాల ప్రకారం మిషన్ భగీరథ కనెక్షన్లు 990 ఏర్పాటయ్యాయి. ఆసరా పథకం ద్వారా పింఛన్ లబ్ధిదారులు 659, రైతుబంధు పథకం లబ్ధిదారులు 1,273, రైతు బీమా పథకం ద్వారా పరిహారం పొందిన కుటుంబాలు 10, మలివిడత రుణమాఫీ లబ్ధిదారులు 48 మంది, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులు 265మంది, రాయితీ గొర్రెల పథకం ద్వారా పొందిన పెంపకందారులు 39, మత్స్యశాఖ ద్వారా వివిధరకాల పనిముట్లు 22మంది ఉన్నారు. వీటితోపాటు ఇతర సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి, యంత్ర పరికరాలు, తదితర పథకాలు పొందిన లబ్ధిదారులు సుమారు మరో 650 మంది వరకు ఉన్నారు. దీంతో గ్రామంలో ఇంచుమించుగా ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు సంఖ్య 3,956మంది ఉన్నారు.

### ప్రతి నెలా పింఛన్ వస్తున్నది..



ప్రతి నెలా నాకు పింఛన్ వస్తున్నారు. అప్పట్లో నాకు మొదట నెలకు రూ.200 వందలు మాత్రమే ఇచ్చారు. కొద్దిరోజుల తర్వాత రూ.500 ఇచ్చారు. కేసీఆర్ వచ్చినంక ఇప్పుడు నెలకు రూ.2 వేలు ఇస్తున్నారు. పింఛన్ ద్వారా వచ్చిన డబ్బులతో నాకు మందుల ఖర్చుకు అక్కరకు వస్తున్నాయి. నాలాంటి వారికి ఎందరికో మా ఊర్లో ముసలొల్లకు పింఛన్లు ఇస్తున్నారు. ముసలివాళ్ల బాధలు తెలిసిన సీఎం కేసీఆర్ మాకు ఈ మాత్రం సాయం చేయడం చాలా సంతోషంగా ఉంది.

– సీహెచ్ తిరుపతయ్య, వృద్ధాప్య పింఛన్‌దారుడు

### రైతుబంధు చాలా గొప్ప పథకం



రైతుబంధు చాలా గొప్ప పథకం. నేను అనేక ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నాను. అప్పుటి నాయకులు రైతును రాజును చేయాలని అని చెప్పారు.. కానీ పంటకు పెట్టుబడి మాత్రం ఎవరు పెట్టలేదు. రైతు సాగుకు పెట్టుబడి పెట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకోవడం సంతోషంగా ఉంది. నాతోపాటు అనేక మంది రైతులకు రైతుబంధు రావడంతో చాలా సంతోషంగా ఉన్నారు. మాటలు చెప్పడమే కాదు రైతుకు అవసరమైర ఉచిత కరెంట్, విత్తనాలు, ఎరువులు అవసరమైనవన్నీ లభిస్తున్నాయి.

– నాగూరి లక్ష్మయ్య, రైతు

## పోలింగ్ కేంద్రాల తనిఖీలు



సీ విజిల్‌యాప్‌పై పంచాయతీల్లో ప్రచారం

కూసుమంచి, అక్టోబర్ 13 : ఎన్నిల కోడ్ రావడం మొదలు అధికారులు పోలింగ్ ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి వాటిల్లో లోటుపాట్లను సవరించడంతోపాటు తనిఖీలను విస్తృతం చేశారు. పంచాయతీ పేరుతో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రధాన ప్రదేశాల్లో ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సీ విజిల్ యాప్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఎక్కడా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, వాల్‌రైటింగ్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కూసుమంచి సీఐ కంది జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రమేశ్‌కుమార్ తనిఖీలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని పరిశీలించి వాటిల్లోని లోపాలను సవరించేందుకు చర్యలు తీసుకున్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తాతా శివకృష్ణ**, తండ్రి: **శ్రీనివాసరావు**, **వయస్సు** : 31 సం||లు, **నివాసం** : ఇ.నెం. 1-216, గరికపాడు గ్రామము, వైరా మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, దాచాపురం గ్రామ పంచాయితీలో చేరిన దాచాపురం గ్రామ రెవిన్యూరికార్డుకు చెందిన సర్వే నెం. 126ఆ/1/2 మింజుమలె నివేశన స్థలము విస్తీర్ణము చ||గ|| 362-93లు, ఇందు సరియగు చ||మీ|| 303-44లు అందు గల ఇ.నెం. 3-32/1గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ||అ|| 604-00లు అట్టి గృహము యొక్క వయస్సు. 01 సం||లు వార్షిక అద్దె రూ. 24,000/-లు అట్టి గృహము యొక్క విద్యుత్ సర్వీస్ మీటరు మరియు గ్రామ పంచాయితీ వారి నీటిపంపు యుక్తముగా **డాక్యుమెంట్** నెం. **2780/2023**గా గల గృహసహితనివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గుర్రాల కృష్ణరెడ్డి గారి స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గుర్రాల కృష్ణరెడ్డి గారి స్థలము, **దక్షిణం** : ఇతరుల స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పుల్లూరు బుబ**, W/o : **దుర్గయ్య**, **వయస్సు** : 38 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : సుద్దవాగుతండ, ముజాహిద్‌పురం గ్రామము, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని, ముజాహిద్‌పురం రెవిన్యూ గ్రామములోని, సుద్దవాగుతండ గ్రామ పంచాయితీ పరిధిలోని, సుద్దవాగుతండ గ్రామకంఠం నందు అసెస్మెంట్ నెం. 206, ఇ.నెం. 1-14/2, విస్తీర్ణం : 364.00 చ||గ|| లేకు తత్సమానం : 304-46 చ||మీ|| విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న R.C.C. Roof House నిర్మాణ వైశాల్యం : 300.32 చ||అ|| A.C.C. Sheet House నిర్మాణ వైశాల్యం : 119.25 చ||అ|| మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్స్చర్స్ సహితముగా **డాక్యుమెంట్** నెం. **4347/2023** గా గల ఈ దాన స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు**: పి.వెంకయ్య గారి ఇల్లు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : కె.విశ్వనాధం గారి ఖాళీ స్థలము, **దక్షిణం** : గ్రామ పంచాయితి రోడ్డు

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542


# పాలేరుకు గోదావరి జలాలు

- **ఆయకట్టుకు తొలగనున్న ఇబ్బందులు**
- **రెండునెలల కిందట సీఎంను కోరిన ఎమ్మెల్యే కందాళ**
- **బయ్యన్న వాగునుంచి గ్రావిటీ ద్వారా నీరు రాక**

కూసుమంచి, అక్టోబర్ 13 : కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితుల్లో పూర్తిగా డెడ్ స్టోరేజిలో జలాశయాలు ఉండడంతో ఈసారి మొదటి పంటకే సాగర్ జలాలు ఇవ్వ లేని పరిస్థితి. అయితే ఉన్న పంటలు కాపాడేందుకు ఈ నెల 5వ తేదీన సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాలేరకు సాగర్ నుంచి 5 టీఎంసీల నీటిని వారంరోజులపాటు ఇవ్వాలని నిర్ణయించారు. మొదటి పంటకే సరిగా నీరు అందని పరిస్థితిలో పాలేరుకు ప్రత్యామ్నయంగా బయ్యారం రిజర్వాయర్ పూర్తిగా శ్రీరాంసాగర్ జలాలతో నింపి దాని మత్తడి ద్వారా పాలేరుకు గోదావరి జలాలు ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకుగాను బయ్యన్న వాగు ద్వారా ఉర్లుగొండవాగులో పడేవిధంగా చేశారు. ఎస్ఆర్ఎస్పీ నీటిని పాలేరుకు తీసుకొని వచ్చి ఇక్కడి పంటలు కాపాడాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి గతంలో రెండునెలల కిందట సీఎం కేసీఆర్‌కు, ఇరిగేషన్ ఈఎస్‌సీలకు విజ్ఞప్తి చేశారు.

### 1,600 క్యూసెక్కుల నీరు

పాలేరు కింద పంటలు ఎండిపోకుండా తగిన ప్రత్యామ్నాయాల్లో భాగంగా బయ్యారం రిజర్వాయర్ నుంచి 1,600 క్యూసెక్కుల నీటిని శుక్రవారం వదిలారు. శనివారం నాటికి అవి పాలేరుకు చేరుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం పాలేరుకు సాగర్ నుంచి వస్తున్న 2,000 క్యూసెక్కుల నీరు మరో నాలుగైదు రోజులు మాత్రమే వచ్చే అవకాశం ఉన్నందున శ్రీరాంసాగర్ నుంచి వచ్చే నీటితో పాలేరు ఆయకట్టు కాపాడేందుకు అన్నివిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. పాలేరు నుంచి ఖమ్మం జిల్లా చివరి ఆయకట్టు కుంచనపర్తి కల్లూరు వరకు నీటిని వదిలి అక్కడ నుంచి క్రమంగా పాలేరు వరకు అన్ని కాలువలకు నీటిని ఇస్తున్నారు.

### 24 గంటలు గస్తీ ఏర్పాటు

పాలేరుకు ప్రస్తుతం వస్తున్న సాగర్ జలాలు ముందుగా చివరి ఆయకట్టుకు ఇచ్చిన తరువాతనే మొదటి ఆయకట్టుకు ఇచ్చే విధంగా ప్రతి రోజు రాత్రింబవళ్లు గస్తీ ఏర్పాటు చేశామని చీఫ్ ఇంజినీర్ విద్యాసాగర్ తెలిపారు. శుక్రవారం నుంచి పాలేరు ద్వారా దిగువకు 2,000 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్లు తెలిపారు. నీటిని ఎక్కడా వృథాకాకుండా చూడాలని రైతులను సీఈ కోరారు. ఎస్ఈ నర్సింగరావు, ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు ఇరిగేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు నీటి విడుదలను పర్యవేక్షిస్తున్నారు.

## ఇంటిబాట పట్టిన విద్యార్థులు



ఆటోల్లో ఇంటికెళ్తున్న విద్యార్థులు

కూసుమంచి, అక్టోబర్ 13 : దసరా సెలవులతో విద్యార్థులు శుక్రవారం ఇంటిబాట పట్టారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బంధువులతో ఆనందంగా ఇంటికెళ్లారు. విద్యా సంవత్సరం మొదలైనప్పటి నుంచి మొదటి సెలవులు కావడంతో ఖుషీఖుషీగా ఉన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ నీలిమ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 13 : మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని కాకరవాయి హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. హోమియో వైద్యురాలు నీలిమ సీజనల్ వ్యాధులు, నివారణ చర్యలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీవో రామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఆటోడ్రైవర్

### ఆర్థికసాయం కోసం ఎదురుచూపు

కూసుమంచి రూరల్, అక్టోబర్ 13 : రెండు కిడ్నీలు చెడిపోయి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆటో కార్మికుడు షేక్ సోందు చికిత్సకు ఆర్థికసాయం కోసం దాతలను వేడుకుంటున్నాడు. మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన షేక్ సోందుకు భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆటో నడుపుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల సోందు రెండు కిడ్నీలు, లివర్ చెడిపోయాయి. కుటుంబ సభ్యులు ఇప్పటికే రూ.2 లక్షల వరకు ఖర్చుచేసి వైద్యం చేయించారు. వైద్యానికి డబ్బులేక సోందు దాతల సాయం కోసం అభ్యర్థిస్తున్నాడు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**PLOT FOR SALE**

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.